## ‘అరూరి’కి విశ్వబ్రాహ్మణుల మద్దతు

పర్వతగిరి, నవంబర్ 11: మండలంలోని ఏనుగల్లుకు చెందిన సుమారు 45 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌కు మద్దతు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ఏనుగల్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అరిగెల రామకృష్ణ, కార్యదర్శి కాగితాల హరీశ్ అధ్యక్షతన చేసిన ఏకగ్రీవ తీర్మాన ప్రతులను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు అందించారు. బీమల్ల చింటు, రాచమల్ల రమేశ్, రాజు, సురేశ్ నేతృత్వంలో 20మంది వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేందర్ రావు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ దమ్మిశెట్టి సంధ్యారాణీ నర్సింగం, ఎంపీటీసీ కోల మల్లయ్య, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసాని వెంకట్, రైతుబంధు సమితి అధ్యక్షుడు డాక్టర్ లింగమూర్తి, ఉప సర్పంచ్ పెండ్లి రమేశ్, మాజీ ఉప సర్పంచ్ సతీశ్ రావు, బూత్ కన్వీనర్లు బుక్క కుమారస్వామి, కానుగంటి రవీందర్, మాసాని రవీందర్, వార్డు సభ్యులు లక్ష్మణ్, కమల్‌హాసన్, తమ్మిశెట్టి శ్రీనివాస్, దుడ్డు మహేందర్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుడు రమేశ్, పార్టీ నాయకులు ఒగ్గుమల్ల నవీన్, నల్లపు అశోక్, చిర్ర మహేందర్, భాస్కర్, మొగిలి, భిక్షపతి పాల్గొన్నారు.



ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందిస్తున్న ఏనుగల్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అరిగెల రామకృష్ణ, కార్యదర్శి కాగితాల హరీశ్

## ఘనంగా తాడు గుంజుడు పోటీలు



బహుమతులను అందిస్తున్న ఎస్సై వీరభద్రరావు

పర్వతగిరి, నవంబర్ 11: మండల కేంద్రంలోని శ్రీపర్వతాల శివాలయం ప్రాంగణంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం తాడు గుంజుడు పోటీలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 16 గ్రూపులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడా పోటీలను ఎస్‌హెచ్‌వో వీరభద్రరావు ప్రారంభించి మాట్లాడారు. విజేతలకు బహుమతులను అందించారు. ట్రైనీ ఎస్సై అశోక్, పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు చిదురాల వేణుగోపాల్, సంపెల్లి వెంకన్న, కొమురయ్య, ఆడెపు జనార్దన్, రమేశ్ పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా కల్లెడ టీమ్ నిలిచి రూ.40వేలు, ద్వితీయ బహుమతిగా నరెంగ తండా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రోళ్లకల్, వెంకటాపురం కలిపి రూ.20వేల నగదు దక్కించుకున్నాయి.



దేవన్నపేటలో గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రమేశ్



నయింనగర్ : గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

# సేవకుడిగా పనిచేస్తున్నా.. మూడోసారి గెలిపించండి

- కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటా
- వచ్చిపోయే నాయకుల చరిత్ర తెలుసుకోవాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

వర్ధన్నపేట, నవంబర్ 11: నియోజకవర్గంలో పదేండ్లుగా సేవకుడిగా పనిచేస్తున్న తనను మూడోసారి గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ ప్రజలను అభ్యర్థించారు. మండలంలోని నల్లబెల్లికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్, కాంగ్రెస్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు, నల్లబెల్లి, ఉప్పరపల్లి గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి గులాబీ కండువాలు కప్పి స్వాగతించారు. నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ కేసీఆర్ ఆశీర్వాదంతో రెండు సార్లు నియోజకవర్గ ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా పనిచేశానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించానని చెప్పారు. కానీ కొందరు ఎన్నికల సమయంలోనే వివిధ పార్టీల్లో చేరి అభ్యర్థులుగా ప్రజల్లోకి వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. వారి చరిత్ర తెలుసుకొని తగిన విధంగా గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. మూడోసారి కూడా తనకు అవకాశం కల్పిస్తే మీబిడ్డగా మరింత సేవలందిస్తానని అన్నారు. పార్టీలో కొత్తగా చేరినవారిని కాపాడుకుంటానని భరోసానిచ్చారు. జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్‌ఖన్నా, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పార్టీ ముఖ్య నాయకులు తుమ్మల యాకయ్య, సిలువేరు కుమారస్వామి, పూజారి రఘు, శ్యాంసుందర్‌రెడ్డి, కస్తూరి అరుణ్ పాల్గొన్నారు.

### కాంగ్రెసోళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

హసన్‌పర్తి: గ్యారెంటీ వారెంటీ లేని పథకాలతో వచ్చే కాంగ్రెసోళ్లకు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని దేవన్నపేటలోని రాజరాజేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో చుంచు రవీందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి హసన్‌పర్తి మండలానికి చెందిన వెయ్యి మంది కాంగ్రెస్, బీజేపీ నుంచి శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి అరూరి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీ 54 డివిజన్ అధ్యక్షుడు వెన్నరెడ్డి జగన్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు చుంచు ఎల్లయ్య, పోరిక స్వప్నా రాజునాయక్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు రూప్‌సింగ్‌కు కూడా ఎమ్మెల్యే రమేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమి చెప్పాలో క్లారిటీ లేని వాళ్లు ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణను అంధకారంగా మారుతుందన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ అందేలా కృషి చేశారని చెప్పారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, ఎంపీపీ సునీత జడ్పీటీసీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దివ్యరాణీ రాజునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు రజనీకుమార్, గ్రామ అధ్యక్షుడు పోలెపెల్లి రాజు మైఖేల్, ఆత్మ డైరెక్టర్ భూపాల్‌గౌడ్, దేవేంద్ర, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, పాక్స్ డైరెక్టర్ విజేందర్. రవి, వాసుదేవరెడ్డి, 65 డివిజన్ ఇన్‌చార్జి కరుణాకర్, రాజు, మార్త, సతీశ్, ధర్మారెడ్డి, రవి పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో 300 మంది చేరిక

నయింనగర్: హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని అరూరి రమేశ్ నివాసంలో ముల్కలగూడెం, వంగపహాడ్, హసన్‌పర్తి గ్రామాలకు చెందిన 300మందికిపైగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కాశీబుగ్గ, నవంబర్ 11: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధి కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య.. ఆర్వోలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడేతో కలిసి సందర్శించారు. జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్‌లోని అన్ని బ్లాకుల గదులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గదులను చూశారు. పోలింగ్ తర్వాత నియోజకవర్గాల వారీగా ఈవీఎంలను భద్రపర్చడానికి స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ హాళ్లు పక్క పక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేయాలని, ఏవిధంగా ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. కేంద్ర ఏర్పాటు ప్రక్రియలో భద్రతా తదితర అన్నిచర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్‌లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు సమీక్షించుకోవాలన్నారు. కౌంటింగ్ కోసం సిబ్బంది, ఏజెంట్స్ ప్రవేశించేందుకు, బయటకు వెళ్లేందుకు వేర్వేరుగా బారికేడ్లతో ఉండాలని తెలిపారు. ఎన్నికల భద్రత, విద్యుత్, వీఐపీ పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లకు కావాల్సిన నీటి, టాయిలెట్స్ సౌకర్యం, పార్కింగ్‌లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది ఈవీఎం కమిషన్ హాల్, కమ్యూనికేషన్ గది, అబ్జర్వర్ల గది, మీడియా సెంటర్ ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. డీసీపీ రవీందర్, ఆర్డీ వాసుచంద్ర పాల్గొన్నారు.

### అర్వపల్లిలో ఇంటింటా ప్రచారం

హసన్‌పర్తి, నవంబర్ 11 : మండలంలోని అర్వపల్లిలో ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపు కోసం గ్రామ అధ్యక్షుడు బైరగోని రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటరును కలుస్తూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాన్ని చూపిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి అరూరి రమేశ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ తగరం జెన్నయ్య, ఉపసర్పంచ్ గట్టు శివకుమార్, మండల కోఆప్షన్ షేక్‌లాల్, మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి, మధుకర్, రతన్, బాబు, లక్ష్మణ్, హరీశ్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఈగ మల్లేశం

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

- సీఎం కేసీఆర్‌తోనే పేదలకు న్యాయం
- బీఆర్‌ఎస్ నాయకుడు ఈగ మల్లేశం
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో పలువురి చేరిక

కాశీబుగ్గ, నవంబర్ 11: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు. శనివారం రాత్రి 14వ డివిజన్‌లోని ఇందిరమ్మకాలనీలో సమావేశంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని అన్నారు. బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. విలీన గ్రామాల్లో ఎమ్మెల్యే అరూరి రమేశ్ చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి వనంరెడ్డి, మాజీ కార్పొరేటర్ యెలగం శ్రీనివాస్, బేతి అశోక్‌బాబు, కార్పొరేటర్ తూర్పాటి సులోచన, 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహా, ఇందిరమ్మకాలనీ అధ్యక్షుడు పెకటవోజు వీరాచారి, జంగిలి కృష్ణమూర్తి, రేన సారంగపాణి, అబ్బోజు సోమకిష్టయ్య, గంద్రకోటి లక్ష్మి, రాజు, బండ్ల సురేందర్, రచ్చ శ్రీకాంత్, వేమునూరి సోమేశ్వర్, రామగిరి మహేశ్ పాల్గొన్నారు.